COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

## ది.20.10.2020 పత్రికా విలేఖర్ల సమావేశంలో రిలీజ్ చేసిన నోట్

ఈ సమావేశంలో సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, డి.రమాదేవి గార్లు పాల్గొన్నారు.

### వరద సహాయక చర్యలు చేపట్టాలి.

గత వారం రోజులుగా తీవ్ర వాయుగుండం, భారీ వర్షాలు, వరదల వలన రాష్ట్రంలో ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, శ్రీకాకుళం, విశాఖపట్నం, కర్నూలు జిల్లాలలో వ్యవసాయ పంటలు తీవ్రంగా నష్టపోయాయి. 2 లక్షల ఎకరాలకు పైగా ఈ నష్టం ఉండవచ్చని అంచనా.

రాష్ట్రంలో తీవ్రంగా నష్టపోయిన ఈ ప్రాంతాలలో సిపిఐ(యం) రాష్ట్ర నాయకత్వ బృందాలు పర్యటించి బాధిత రైతాంగం, పేదలను కలుసుకొంది. క్షేత్ర స్థాయిలో నష్టాలను పరిశీలించి అంచనా వేసింది. ఈ పర్యటనల్లో గుంటూరు జిల్లా తాడేపల్లి మండలాల్లో సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు, కృష్ణా జిల్లాలో సిపిఐ(యం) కేంద్ర కమిటీ సభ్యులు వి.శ్రీనివాసరావు, పశ్చిమ గోదావరి జిల్లాలో సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, గుంటూరు జిల్లాలో సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి.రమాదేవి నేతృత్వంలో ఈ బృందాలు పర్యటించాయి. శ్రీకాకుళం, విశాఖపట్నం, కర్నూలు జిల్లాల్లో సిపిఐ(యం) జిల్లా నాయకత్వ బృందాలు పర్యటించాయి.

గుంటూరు జిల్లా తాడేపల్లి మండలంలోని కుంచనపల్లి, గుండిమెడ, మెల్లెంపూడి, వడ్డేశ్వరం, కొలనుకొండ గ్రామాలలో ఆకుకూర పంటలు 200 ఎకరాలు, కంద, అరటి, పసుపు తదితర పంటలు 800 ఎకరాల్లో పూర్తిగా దెబ్బతిన్నాయి. కుంచనపల్లి గ్రామంలోని కె.ఎల్.యూనివర్శిటీ యాజమాన్యం మురుగు కాల్వను తూరలు పెట్టి చిన్నదిగా చేయడం వలన నీరు పెద్దయెత్తున వచ్చి మొత్తం ఈ వేయి ఎకరాలను ముంచివేసింది. గుంటూరు జిల్లా కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని 15 వేల ఎకరాల్లో అరటి, కంద, పసుపు, బొప్పాయి, తమలపాకు పంటలు నష్టపోయాయి. ఫ్లడ్ మేనేజిమెంటు వైఫల్యం వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది.

పశ్చిమ గోదావరి జిల్లాలో లక్షా యాభై వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. వరి, ప్రత్తి, మిర్చి, అరటి, ఆక్వా, కూరగాయల పంటలు నష్టపోయాయి. ఈ జిల్లాలో గోదావరి నది, తమ్మిలేరు, ఎర్రకాలువ, గుండేరు తదితర వాగుల వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది. కృష్ణా జిల్లా తోట్లవల్లూరు, కంకిపాడు మండలాలకు చెందిన 50 లంక గ్రామాల్లో తమలపాకు, అరటి, పసుపు, కంద పంటలు 9,370 ఎకరాలలో నష్టపోయాయి. ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళంలో 5 వేల ఎకరాలలో వరి, అరటి, మొక్కజొన్న, ప్రత్తి, చెరకు పంటలు దెబ్బతిన్నాయి. విశాఖ జిల్లాలో వరి, జొన్న పంటలకు 3 వేల ఎకరాలలో నష్టం జరిగింది. కర్నూలు జిల్లాలో మొక్కజొన్న, వరి, వేరుశనగ, ప్రత్తి పంటలు బాగా దెబ్బతిన్నాయి. 70,672 ఎకరాలలో నష్టం వాటిల్లింది.

**డిమాండ్లు :**

(1) అఖిల పక్షాల సమావేశం జరిపి వరద సహాయక చర్యలపై చర్చించాలి.

(2) ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పంటలను ఎన్యూమరేషన్ చేయించి నష్టపరిహారం అందించాలి.

(3) వరద, భారీ వర్షాల వలన నష్టపోయిన కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందించాలి. ఇళ్ళు నష్టపోయిన వారికి వెంటనే సహాయం అందించాలి. డ్రైనేజి శాశ్వత పరిష్కారాలపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి.

(4) వరి పంటకు ఎకరానికి రు.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలి. వాణిజ్య పంటలకు ఎకరానికి రు.50వేలు పరిహారం ఇవ్వాలి. పంటల బీమా పథకం అమలు చేయాలి. నష్టపరిహారం వాస్తవ సాగుదార్లకే (కౌలు) ఇవ్వాలి.

(5) నష్టపోయిన రైతాంగానికి పంట రుణాలు పూర్తిగా మాఫీ చేయాలి. రెండవ పంటకు రుణాలు, ఉచితంగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఇవ్వాలి.

(6) గత సంవత్సరం తాలూకు ఇన్‌పుట్ సబ్సిడీని వెంటనే చెల్లించాలి.

(7) ప్రకాశం బ్యారేజి వద్ద ప్రభుత్వం ఈ వర్షాకాలం సమయంలో ఫ్లడ్ మేనేజిమెంటు చర్యలు చేపట్టాలి.

(8) గోదావరి జిల్లాల్లో ఏరులు, వాగులు, మురుగు కాల్వల ముంపు నుండి శాశ్వత నివారణా చర్యలు చేపట్టాలి. పథకాలు అమలు చేయాలి.